


# DEPARTMENT OF TELUGU ACTIVITES 2018-19

## 1.తెలుగు భాష దినోత్సవం 29-08-2018

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల నందు తెలుగు విభాగం ఆద్వర్యం లో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరామ మూర్తి గారు మాట్లాడుతూ గిడుగు రామూర్తి పంతులు గారి జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని తెలుగు వాడిగా పుట్టినందుకు ప్రతి ఒక్కరు గర్వపడాలని తెలియజేసారు .ఈ కార్యక్రమం లో తెలుగు అధ్యాపకులు పి.నాగరాజు గారు మాట్లాడుతూ వ్యవహారిక భాష లో విద్యాభోధన జరుగుతుంది అంటే దానికి కారణం గిడుగు వారు అని తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో ఇతర అధ్యాపకులు,153 మంది విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం

29-08-2018





## 2.ఉపాధ్యాయదినోత్సవం 05-09-2018

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల నందు తెలుగు విభాగం ఆద్వర్యం లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరామ మూర్తి గారు మాట్లాడుతూసర్వేపల్లి రాధాకృష్ణ గారు ఒక అధ్యాపక స్థాయి నుండి రాష్ట్రపతి వరకు వెళ్ళారంటే ఆయన కృషి,పట్టుదలే కారణం అని వివరించారు.ఈ కార్యక్రమంలోఇతర అధ్యాపకులు,215 మంది విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

## 3.అతిధి ఉపన్యాసం 19-12-2018

మహాకవి శ్రీ.శ్రీగారి మహాప్రస్తానం అనే అంశంపై తెలుగు అధ్యాపకులు ఎన్.వెంకటేశ్వరరావు గారు అతిధి ఉపన్యాసం ఇచ్చియున్నారు.



## 4.సంక్రాంతి సంబరాలు 11-01-2019

సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని  కళాశాలలో మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి, ఈ కార్యక్రమాలను తెలుగు శాఖ మరియు సాంస్కృతిక  శాఖ వారు సంయుక్తం గా నిర్వహించారు .జనవరి11 వ తేదీన సంక్రాంతి రుచులు కార్యక్రమం నిర్వ హించబడినది. అదే తేదీన రంగ వల్లుల పోటి ,మరియు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించబడ్డాయి  ఈ  కార్యక్రమాలలో విద్యార్ధిని ,విద్యార్ధులు సాంప్రదాయకమైన వంటలను  ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్  శ్రీ కె.శ్రీరామ మూర్తి  గారు పాల్గొన్నారు.








“ SANKRANTHI SAMBARAM “ Sankranthi Festival Celebrations Dated :

10,11-01-2019

## 5.అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం 21-02-2019

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి )లో ఫిబ్రవరి 21 2019 వ తేదీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం సభను ఏర్పాటు చేయగా, కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరామ మూర్తి గారు అధ్యక్షత వహించారు.మాతృభాష ద్వారానే భావ వ్యక్తీకరణ, భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, మాతృభాష ఆధారంగా పరభాషలో నైపుణ్యాలు సంపాదించవచ్చని, మాతృభాష మానవుని లో చైతన్యాన్ని చేకూర్చే మేధస్సును, జ్ఞానాన్ని అందించి మానవ మనుగడకు, అభివృద్ధికి మరింత సహాయకారి అవుతుందని తెలియజేశారు. మన కళాశాలలో తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయిలను అధిష్టించారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి అవకాశాలు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిష్టించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తెలుగు విభాగాధిపతి డా.పి.నాగరాజు నిర్వహణలో కళాశాల లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ ,పద్యపఠనం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సభానంతరం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు పి. శ్రీదేవి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




తెలుగు విభాగం